A1TV NEWS

# ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంచిక :01 సంపుటి : 72 బుధవారం - సెప్టెంబర్ 13 2023 పేజీలు 4. వేల :4 /

## ఆరు నెలలు ఆగు జగన్...

# అంతరిక్షంలో దాక్కున్నా నిన్ను వదిలిపెట్టం.

ఆంధ్ర ప్రగతి అమరావతి సెప్టెంబర్ 12: చంద్రబాబు అరెస్టుతో కొందరు ప్రాణాలు కొల్పోయారు.
ఆ కుటుంబాలను పరామర్శిస్తాను.
ఎవ్వరికీ భయపడనక్కర్లేదు.
నేను వస్తున్నా.. నేనే ముందుంటా.
స్వాతంత్ర్య సమరం మనం చూడలేదు.
కానీ ఇప్పుడు ఆ స్పూర్తితో పోరాడాల్సి ఉంటుంది.
జనం ఆలోచించాలి.
ఇలాగే భయపడుతూ కూర్చొంటే ఏపీ సర్వ నాశనం అవుతుంది.
సైనికుల్లా ప్రతి ఒక్కరూ తిరగబడాల్సిన సమయం ఆసన్నమైంది.
ఆలోచించడం కాదు.. రాష్ట్రాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిది.
జగనుకు మనుషులేంటేనే అలర్జీ.
ముచ్చి మూతి పెట్టుకుని ఎంగిలి మెతుకులు-విదిల్చే స్వభావం జగనుది.
రూ. 10 ఇచ్చి.. రూ. 100 గుంజుకునే స్వభావం వైసీపీది. హిందూపురంలో టీడీపీ హయాంలో జరిగిన అభివృద్ధే మిగిలింది.. ఇప్పుడు అభివృద్ధే లేదు.మాట తప్పని పార్టీ మాది.మాట తప్పకపోవడం అనేది ఎన్టీఆర్ నుంచి మా పార్టీకి వారసత్వంగా వచ్చింది.చంద్రబాబు కడిగిన ముత్యంలా బయటపడతారు.టీడీపీ ఎన్నో సంక్షోభాలు చూసింది.. ఇప్పుడూ




అధిగమిస్తాం.ఇప్పుడే కాదు.. ఇంకా కేసులు పెడతారు.జగన్ లండన్ ఎందుకెళ్లారు.ఇవాళే జగన్ ఏపీకి వచ్చాడంట.. ఈ హ్యాంగోవర్ దిగడానికి మరో పది రోజులు పడుతుందేమో..? ప్రజాపక్షాన పోరాడతాం.మన శక్తి యువత.. వారిని స్ట్రీమ్ లైన్ చేయాలి.కానీ జగన్ ప్రభుత్వం గంజాయికి బానిసలుగా మార్చేస్తున్నారు.హిందూపురంలో ప్రభుత్వాస్పత్రిలో పందులు.. పశువులు తిరుగుతున్నాయి.
జగన్ ఏపీని ప్రపంచ పటంలో లేకుండా చేశారు.
అభూత కల్పనలు సృష్టించి చంద్రబాబుపై కేసు పెట్టారు. అభివృద్ధికి సంక్షేమానికి చంద్రబాబు బ్రాండ్ అంబాసిడర్.ఓటమి తథ్యమనే భయంతో జగన్ ఈ కేసులు పెట్టించినట్టు కన్పిస్తోంది.
తాను 16 నెలలు జైల్లో ఉన్నాను కదా అని చంద్రబాబును 16 రోజులైనా జైల్లో పెట్టాలనే ఉద్దేశ్యంతోనే ఈ కేసును సృష్టించారు.
స్కిల్ డెవలప్మెంట్ శిక్షణకు సంబంధించి సీమెన్స్ సంస్థతో తొలి ఒప్పందం 2013లో ఒప్పందం కుదుర్చుకుంది.
అలాగే ట్రైనింగ్ నిమిత్తం డిజైన్ టెక్ సంస్థతో ఒప్పందం కుదుర్చుకున్నారు.
సీమెన్స్ సాఫ్ట్ వేర్ సరఫరా చేస్తే.. డిజైన్ టెక్ శిక్షణ ఇచ్చింది.
ప్రభుత్వ వాటాగా 10 శాతం
హిందూపురంలో మేమూ స్కిల్ డెవలప్మెంట్ శిక్షణలో మేళా నిర్వహించాం.రాష్ట్రం మొత్తం మీద 2.13 లక్షల మందిఆ రోజున తెలుగువాకి ఆత్మాభిమానం కోసం ఎన్టీఆర్ పార్టీని పెట్టారు.చంద్రబాబు హయాంలో హైదరాబాద్ ఎంతో అభివృద్ధి చెందింది.ఒక్క ఓటంటూ అధికారంలోకి వచ్చి సర్వనాశనం చేశారు.దేశవ్యాప్తంగా పార్టీలను ఏకం చేసిన ఘటనత ఎన్టీఆరుది.
పార్టీలను ఏకం చేయడం అంటే దేశాన్నే ఐక్యం చేయడమే.

## నిజాయితీ వైపు నిలబడ్డ

# దళిత ముద్దుబిడ్డ పివి రమేష్.

ఆంధ్ర ప్రగతి అమరావతి సెప్టెంబర్ 12: పీవీ రమేష్, మాజీ ఐఏఎస్ అధికారి..
ఈయన స్టేట్మెంట్ తప్పుదోవ పట్టించి, చంద్రబాబుని అరెస్ట్ చేసారు.అది తప్పు అని, చంద్రబాబుకు ఏ పాత్ర లేదని చెప్పటమే కాదు, నిన్న ప్రెస్ మీట్ పెట్టి చెప్పాలని అనుకున్నారు. రిటైర్మెంట్ తరువాత మేఘాలో పని చేస్తున్నారు. 8 లక్షల జీతం అయిన. మేఘా రెడ్డి, జగన్ రెడ్డికి ఎంత సన్నిహితుడో తెలిసిందే. ప్రెస్ మీట్ పెట్టటం కుదరదని మేఘా రెడ్డి చెప్తే, 8 లక్షల ఉద్యోగానికి రాజీనామా చేసాడు.
అవతల పోరాటం రాక్షసులతో.. మరో పక్క భారీ జీతం... అన్నీ వదులుకుని, నిజాయితీ వైపు నిలబడ్డ దళిత ముద్దు బిడ్డ.
ఈ రోజుల్లో ఇలాంటి వారిని, అందరూ అబినంధించాలి, అప్పుడే ధర్మం నిలబడుతుంది. మేఘా ఇంజినీరింగ్ సంస్థ బాధ్యతల నుంచి విశ్రాంత ఐఏఎస్ అధికారి పీవీ రమేశ్ తప్పుకొన్నారు. ఈ మేరకు తన రాజీనామా లేఖను ఆ సంస్థ ఎండీ కృష్ణారెడ్డికి పంపారు.
వ్యక్తిగత కారణాల రీత్యా బాధ్యతల నుంచి తప్పుకొంటున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో సీఐడీ తీరుపై పీవీ రమేశ్ పలు అనుమానాలు వ్యక్తం చేశారు.



మరోవైపు మేఘా సంస్థ తనను రాజీనామా చేయాలని కోరినట్లు సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారాన్ని ఆయన తప్పుబట్టారు. తనను రాజీనామా చేయాలని ఎవరూ కోరలేదని స్పష్టం చేశారు. ఈ మేరకు ట్విటర్ (ఎక్స్)లో పోస్ట్ చేశారు.. దేవుడు కూడా నన్ను ప్రభావితం చేయలేదు..
"ఆ దేవుడే దిగివచ్చి చెప్పినా తప్పు చేయను.. ఒత్తిళ్లకు లొంగను. నా జీవితం మొత్తం ప్రజాసేవ కోసమే పనిచేశా. నిరంతరాయంగా.. నిస్సందేహంగా ప్రజాసేవ చేశా. జీవితంలో ఏ క్షణంలోనూ ఒత్తిళ్లకూ తలొగ్గలేదు. రాజకీయ, సామాజిక, ఆర్థిక, వ్యాపార ఒత్తిళ్లకు అతీతంగా పనిచేశా. విస్తృత ప్రజాప్రయోజనాలకు అనుగుణంగా పనిచేయాలన్నదే నా మనస్సాక్షి. దానికి విరుద్ధంగా ఆ దేవుడు కూడా నన్ను ప్రభావితం చేయలేదు" అని పీవీ రమేశ్ పేర్కొన్నారు.



# త్వరలో నారా లోకేష్ కూడా అరెస్ట్..?

### -సీఐడీ చీఫ్ కీలక వ్యాఖ్యలు

ఆంధ్ర ప్రగతి అమరావతి సెప్టెంబర్ 12: స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో టీడీపీ అధినేత చంద్రబాబును అరెస్ట్ చేయగా.. ఈ కేసులో త్వరలో నారా లోకేష్ కూడా అరెస్ట్..? సీఐడీ చీఫ్ కీలక వ్యాఖ్యలుస్కిల్ డెవలప్‌మెంట్ కేసులో టీడీపీ అధినేత చంద్రబాబును ఏపీ సీఐడీ పోలీసులు అరెస్ట్ చేయగా.. ఇదే కేసులో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను కూడా అరెస్ట్ చేస్తారనే ప్రచారం జరుగుతోంది. ఏపీ సీఐడీ చీఫ్ సంజయ్ చేసిన వ్యాఖ్యలు అందుకు బలం చేకూరుస్తున్నాయి. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో నారా లోకేష్ పాత్ర కూడా ఉందని, త్వరలోనే ఆయనను కూడా విచారిస్తామని సంజయ్ ప్రెస్‌మీట్‌లో తెలిపారు. లోకేష్ పాత్రను కూడా బయటపెడతామని, ఏపీ ఫైబర్ నెట్, ఇన్నర్ రింగ్ రోడ్ అక్రమాల కేసులో కూడా నారా లోకేష్ పాత్రపైన విచారణ చేస్తామని చెప్పారు.



## లెజెండ్ చేతికి

# టీడీపీ పగ్గాలు.

-27 సంవత్సరాల తర్వాత నందమూరి కుటుంబానికి టిడిపి పగ్గాలు.
-చంద్రబాబు అరెస్టుతో మరణించిన వారి కుటుంబాలను పరామర్శించనున్న బాలకృష్ణ - ఓదార్పు యాత్ర చేయనున్న హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ

ఆంధ్ర ప్రగతి అమరావతి సెప్టెంబర్ 12:
ఏపీలో రాజకీయాలు రసంతరంగా మారాయి. సిల్క్ డెవలప్మెంట్ స్కాంలో టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడును సిఐడి అధికారులు అరెస్టు చేయడంతో ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. స్కిల్ డెవలప్మెంట్ స్కాంలో వందల కోట్లు చేతులు మారినట్టు సీఐడీ అధికారులు గుర్తించారు. దీని వెనుక చంద్రబాబు హస్తం ఉందనే కారణంతోనే ఆయన్ను అదుపులోకి తీసుకున్నట్టు అధికారులు వెల్లడించారు.
అనంతరం చంద్రబాబును కోర్టులోహాజరుపర్చడం..ఆయనకు ఏసీబీ కోర్టు 14 రోజుల రిమాండ్ విధించడం అన్ని కూడా చక చక జరిగిపోయాయి.చంద్రబాబు అరెస్ట్ కావడంతో.. టీడీపీ వర్గాలు ఒక్కసారిగా షాక్‌కు గురైయ్యాయి. ఇప్పటికిప్పుడు బెయిల్ వస్తుందనే ఆశలు కూడా టీడీపీ నేతల్లో కనిపించడం లేదు.దీంతో తదుపరి కార్యచరణపై టీడీపీ నేతలు ఫోకస్ పెట్టారు. ముఖ్యంగా చంద్రబాబు జైల్లో ఉన్న ప్రస్తుత పరిస్థుతుల్లో టీడీపీని ఎవరు ముందుండి నడిపిస్తారా అని పార్టీ క్యాడర్ చాలా అతృతుగా ఎదురు చూస్తుంది.
పార్టీ వ్యవహారాలను బాలకృష్ణను దగ్గరుండి చూసుకోవాలని చంద్రబాబు సూచించారని సమాచారం. ఇటువంటి తరుణంలో హిందూపురం ఎమ్మెల్యే , చంద్రబాబు బామర్ది బాలకృష్ణ పార్టీని ముందుకు నడిపించడానికి సిద్ధం అవుతున్నారు. తాజాగా మీడియా సమావేశం నిర్వహించిన బాలకృష్ణ దీనిపై స్పష్టతను ఇవ్వడం జరిగింది. చంద్రబాబుకు సానుభూతి తెలిపిన ప్రతి ఒక్కరినీ కలుస్తామన్నారు. నేనొస్తున్నా.. ఎవరూ భయపడాల్సిన పనిలేదని బాలకృష్ణ పార్టీ కార్యకర్తలకు భరోసానిచ్చారు.
తండ్రి చంద్రబాబు జైల్లో ఉండటంతో నారా లోకేష్ పార్టీకి నాయకత్వం వహిస్తారని అందరు భావించారు. ఈ సమయంలో పార్టీ బాధ్యతలు తీసుకోవడం సరైంది కాదని నారా లోకేష్ భావించడంతోనే...ఆ స్థానాన్ని బాలకృష్ణకు ఇస్తున్నారని తెలుస్తుంది. దీంతో టీడీపీ పగ్గాలు బాలకృష్ణ చేపట్టడం లాంఛనమే అయింది. 27 ఏళ్ల తరువాత టీడీపీకి నందమూరి వంశం తిరిగి నాయకత్వం వహిస్తుంది. తెలుగుదేశం వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు దగ్గర నుంచి చంద్రబాబు పార్టీని కైవసం చేసుకున్న సంగతి అందరికి తెలిసిందే. అప్పటి నుంచి ఇప్పటి వరకూ చంద్రబాబే టీడీపీకి నాయకత్వం వహిస్తూ వస్తున్నారు.
చంద్రబాబు అనంతరం పార్టీ బాధ్యతలను నారా లోకేష్‌కు ఇచ్చేందుకు సన్నద్ధం అవుతున్న తరుణంలో..అధినేత అరెస్ట్ కావడం టీడీపీ శ్రేణులు ఒక్కసారిగా దిగ్భ్రాంతికి గురైయ్యారు. ప్రస్తుతం తరుణంలో బాలకృష్ణనే పార్టీని నడిపించడం సరైందని చంద్రబాబు భావించారు. ఆయన సూచనల మేరకే బాలకృష్ణ ఈ రోజు మీడియా సమావేశం నిర్వహించి.. ప్రజల్లోకి వస్తున్నానని ప్రకటించారని తెలుస్తుంది.చంద్రబాబు జైలు నుంచి రాగానే తిరిగి పార్టీ పగ్గాలు ఆయనకు ఇవ్వడం జరుగుతుందని పార్టీ నాయకులు చర్చించుకుంటున్నారు.

# బాల్యవివాహాల నియంత్రణకు పకడ్బందీ చర్యలు తీసుకోండి.

## -కమిటీలు చురుకుగా వ్యవహరించాలి -జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్



ఆంధ్ర ప్రగతి నంద్యాల, సెప్టెంబర్ 12:
బాల్య వివాహ నిరోధక చట్టాన్ని జిల్లాలో పటిష్టంగా అమలుచేసి బాల్య వివాహాల నియంత్రణకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ కమిటీ సభ్యులను, సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ బాల్య వివాహాల నిరోధక చట్టంపై వివిధ శాఖల అధికారులతో ఏర్పాటు చేసిన సమన్వయ కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ తో పాటు జిల్లా ఎస్పీ కె. రఘువీర్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ మాట్లాడుతూ బాల్య వివాహాల నియంత్రణకు ఏర్పాటు చేసిన గ్రామ, పట్టణ స్థాయి కమిటీలు చురుకుగా వ్యవహరించి అరికట్టేందుకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి గ్రామంలో సచివాలయ సిబ్బందితో పాటు అందుబాటులో ఉన్న మానవ వనరులను వినియోగించుకుని బాల్య వివాహాలు జరిగే ప్రదేశాలను గుర్తించి అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. 18 సంవత్సరాల్లోపు వున్న పిల్లల జాబితా అన్ని పాఠశాలల్లో అందుబాటులో ఉందని సచివాలయ సిబ్బందితో కోఆర్డినేట్ చేసుకొని నియంత్రించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. బాల్య వివాహాలను వ్యతిరేకించిందేకు విద్యావంతులు, మేధావులు, మహిళా సంఘాలు, స్వచ్ఛంద సంస్థలను భాగస్వామ్యం చేసి అరికట్టేందుకు చర్యలు తీసుకోవడంతో పాటు సంపూర్ణ అవగాహన కల్పించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలోని కొన్ని ప్రాంతాల్లో బాల్య వివాహాలు జరిగే గ్రామాలు, వీటికి గల మూల కారణాలను అన్వేషించి వ్యవస్థను సరిచేసేందుకు కమిటీ సభ్యులు కృషి చేయాలన్నారు. చిన్న వయస్సులోనే వివాహాలు చేయడం వలన పిల్లలు మానసికంగా, శారీరకంగా ఇబ్బంది పడే అంశాలపై తల్లిదండ్రులకు సంపూర్ణ అవగాహన కల్పించాలన్నారు. ఎక్కడైనా బాల్య వివాహాలు జరిగితే సంబంధిత సమాచారాన్ని చేరవేసే మెకానిజాన్ని పకడ్బందీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. బాల్య వివాహాలను నివారించడం ద్వారా మాతా,శిశు మరణాలు తగ్గుముఖం పడతాయన్నారు. బాల్య వివాహాలు జరిపితే శిక్ష అనేది ఒక భాగం మాత్రమేనని... ఇందుకు తగ్గ కౌన్సిలింగే ప్రధానమని పక్కాగా నిర్వహిస్తే సులభంగా అరికట్టవచ్చని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.

జిల్లా ఎస్పీ కె. రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామస్థాయిలో నెట్వర్క్ ఉన్న నేపథ్యంలో బాల్య వివాహాలు జరుగుతున్న కమ్యూనిటీ వర్గాలను గుర్తించి అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రధానంగా సుగాలి, చెంచు, బుడగజంగాలు తదితర వర్గాల్లో ఫోకస్ పెట్టి నియంత్రించాలన్నారు. అనంతరం బాల్య వివాహాల నిషేధ చట్టం వాల్పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు జుబేదా బేగం, మహిళా శిశు సంక్షేమ శాఖ పీడీ నిర్మల, బాలల సంరక్షణాధికారి శారద, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితాలో పేర్ల సవరణ ప్రక్రియను వేగవంతం చేయండి.

## -స్వచ్ఛమైన, పారదర్శకమైన ఓటర్ల జాబితాను రూపొందించండి
## -రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముఖేశ్‌కుమార్ మీనా



ఆంధ్ర ప్రగతి నంద్యాల, సెప్టెంబర్ 12:
భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓటర్ల జాబితాలో పేర్ల సవరణ ప్రక్రియను వేగవంతం చేసి ఈనెల 15వ తేదీలోగా పూర్తి చేయాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనా అన్ని జిల్లాల కలెక్టర్లను సూచించారు. మంగళవారం ఎలక్షన్ కమిషన్ కార్యాలయం నుండి రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముఖేష్ కుమార్ "ప్రత్యేక ఓటర్ల జాబితా సంక్షిప్త సవరణ 2024" కు సంబంధించి ఓటర్ల జాబితా పునః పరిశీలన, 6,7,8 ఫామ్ ల స్వీకరణ, ఇంటింటి సర్వే, డూప్లికేట్, షిఫ్టెడ్, డెత్ ఎలెక్టోరల్స్, జంక్ క్యారెక్టర్, 10 కంటే ఎక్కువ ఓట్లు ఉన్న హౌసెస్, రేషనలైజేషన్ ఆఫ్ పోలింగ్ స్టేషన్స్, మొదటి, రెండవ, మూడవ దశ లో ఎపిక్ కార్డ్స్ జనరేషన్, ప్రిటింగ్, పంపిణీ తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.

కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్, జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్ఓ పుల్లయ్య, అన్ని నియోజకవర్గాల ఈఆర్ఓలు, కలెక్టరేట్ ఎన్నికల విభాగం అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ మాట్లాడుతూ ప్రత్యేక ఓటర్ల జాబితా సంక్షిప్త సవరణకు సంబంధించి 75,259 ఓటర్లను పునః పరిశీలించి నివేదికలు సమర్పించామన్నారు. నంద్యాల, ఆళ్లగడ్డ, బనగానపల్లి, డోన్ అసెంబ్లీ నియోజకవర్గాల నుండి రాజకీయ పార్టీ ప్రతినిధులు సూచించిన 27,194 బోగస్ ఓట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించి తొలగించామని వివరించారు. 6,7,8 ఫామ్ లకు సంబంధించి స్వీకరించిన 42,843 దరఖాస్తులలో 18,433 ఓటర్ జాబితాలో పొందుపరిచామని పెండింగ్లో ఉన్న 21,989 క్లెయిమ్స్ ను నాలుగు రోజుల్లో పూర్తి చేస్తామని కలెక్టర్ వివరించారు. డూప్లికేట్, షిఫ్టెడ్, డెత్ ఓటర్లకు సంబంధించి 47,432 ఓట్లను జాబితాలో సవరించామన్నారు. తొలగించిన ఓట్లకు సంబంధించి పెండింగ్లో ఉన్న 26,587 ఓట్ల వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి నాలుగు రోజుల్లో పూర్తి చేస్తామని కలెక్టర్ తెలిపారు. ఇంటింటి సర్వేలో 10,936 ఓటర్లు కొత్తగా నమోదు చేసుకున్నారన్నారు. జంక్ క్యారెక్టర్ కు సంబంధించి పెండింగ్లో ఉన్న 105 ఓటర్లను, 10 కంటే ఎక్కువ ఓట్లు వుండి పెండింగ్ లో ఉన్న 3908 గృహాలను క్షేత్రస్థాయిలో పునః పరిశీలించి జాబితాలో పొందుపరుస్తామని కలెక్టర్ వివరించారు.

వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఓటర్ల జాబితాలోని సవరణలు, జంక్ క్యారెక్టర్స్, చేర్పులు మార్పులు తదితరాలకు సంబంధించి వివరాలను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి ఈ నెల 15 తేదీలోగా స్వచ్ఛమైన, పారదర్శకమైన ఓటర్ల జాబితాను సిద్ధం చేయాలని ఈఆర్ఓ, ఏఈఆర్వోలను ఆదేశించారు.

# నిర్లక్ష్యంగా వ్యవహరించిన డ్యూటీ డాక్టర్ పై చర్యలు తీసుకోవాలి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 12:
నంద్యాల పట్టణంలోని జిల్లా ప్రభుత్వ హాస్పిటల్ లో గోస్పాడు మండలం లోని కస్తూరిబా పాఠశాలకు చెందిన ఒక విద్యార్థిని కి ఫుడ్ పాయిజన్ అయిందని తీసుకొని వస్తే పేషెంట్లను పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిన డ్యూటీ డాక్టర్ పై చర్యలు తీసుకోవాలని సిపిఐ (యంయల్ )ఆర్ ఐ పార్టీ జిల్లా కార్యదర్శి గాలి రవిరాజ్ డిమాండ్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ హాస్పిటల్ లో పేషెంట్లను పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న డాక్టర్లు నర్సులు తమ విధులను సక్రమంగా నిర్వర్తించాల్సి పోయి పెషేంట్ల పట్ల దురుసుగా ప్రవర్తిస్తూన్నారు సమాజంలో దేవుని తర్వాత డాక్టర్ కు మాత్రమే దండం పెడతారు అలాంటి డాక్టర్లే ఈవిధంగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ పేషెంట్ల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు చాలా మంది పేదలు ప్రైవేట్ హస్పిటల్ కు వెళ్లే సోమత లేక ఇలా ప్రభుత్వ ఆసుపత్రులను ఆశ్రయిస్తే ఇలా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ పేషెంట్ల ప్రాణాలను గాలికి వదిలేసిన వైద్యులను తక్షణమే విధులనుండి తప్పించాలని సిపిఐ (యంయల్ )ఆర్ ఐ పార్టీ జిల్లా కార్యదర్శి గాలి రవిరాజ్ డిమాండ్ చేశారు. ఇలా చేయడం వలన ఇంకొందరు మారతారన్నారు. అలాగే గోస్పాడు మండలం లోని కస్తూరిబా పాఠశాల లో ఫుడ్ పాయిజన్ అయిందంటే నాసిరకం భోజనం చేశారా ఇలాంటి వాటిపై విచారణ చేపట్టాలని అందుకు కారణమైన హాస్టల్ నిర్వాహకులపై కూడా చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులను వారు కోరారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో కార్యక్రమంలో కలాంబాష శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.






# టిడిపి విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొన్న భూమా.



ఆంధ్ర ప్రగతి కర్నూలు సెప్టెంబర్ 12:
సెప్టెంబర్ 12వ తేదీ మంగళవారం నాడు కర్నూలు పట్టణం లోని మౌర్య హొటల్ నందు తెలుగుదేశం పార్టీఅధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అరెస్ట్ మీద కార్యచరణ కార్యక్రమము చర్చించడానికి జరిగిన ఉమ్మడి కర్నూలు జిల్లా, టిడిపి విస్తృతస్థాయి సమావేశం లో నంద్యాల నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి మాజీ శాసన సభ్యులు భూమా బ్రహ్మానంద రెడ్డి మరియు నంద్యాల నియోజకవర్గ కౌన్సిలర్స్, టిడిపి నాయకులు క్లస్టర్స్,యూనిట్ ఇంఛార్జి లు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# గడప గడపకు మన ప్రభుత్వం"ను నిర్వహించిన ఎమ్మెల్యే కాటసాని.



ఆంధ్ర ప్రగతి పాణ్యం సెప్టెంబర్ 12:.
పాణ్యం ఎమ్మెల్యే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షులుకాటసాని రాంభూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఈరోజు పాణ్యం నియోజకవర్గ పరిధిలోని భూపణపాడు గ్రామంలో ఉదయం, మద్దూరు గ్రామంలో సాయంత్రం గడప,గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఎమ్మెల్యే కాటసాని ఆ గ్రామాలలోని ప్రతీ గడపకు వెళ్లి రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేస్తున్న జనరంజక పాలన,అవినీతి రహిత పాలన గురించి ప్రజలకు వివరిస్తూ జగనన్న ప్రభుత్వాన్ని దీవించాలని కోరారు.ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను అర్హత కలిగిన ప్రతీ ఒక్కరికి అందేలా చూడాలని సంబంధిత సచివాలయ సిబ్బందిని ఆదేశించారు ఎమ్మెల్యే శ్రీ.కాటసాని రాంభూపాల్ రెడ్డి.ఈ కార్యక్రమంలో...మాజీ జడ్పీటీసీ సూర్యనారాయణ రెడ్డి,ఎంపీపీ హుస్సేన్ బి,సర్పంచ్ ప్రదీప్ కుమార్ రెడ్డి, జేసిఎస్ మండల కన్వీనర్ సుమంత్ కుమార్ రెడ్డి, మహేంద్ర రెడ్డి,శ్రీనాథ్ రెడ్డి, జయచంద్ర రెడ్డి,భరత్ కుమార్ రెడ్డి, వినోద్ రెడ్డి,మాజి సర్పంచ్ మద్దిలేటి, వైస్ సర్పంచ్ లీలావతి, ఎంపీటీసీ లక్ష్మీదేవి,గణపం సుబ్బారెడ్డి, కైలాష్,శ్రీకాంత్, అక్బర్, మహేంద్ర రెడ్డి,మహిదర్ రెడ్డి,ఇంకా పలువురు వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది గ్రామ వాలంటిరీలు, తదితరులు పాల్గొన్నారు.

# ఐటీడీఏ ద్వారా మామిడి మొక్కల పెంపకం.




ఆంధ్ర ప్రగతి ఆత్మకూరు సెప్టెంబర్ 12:
మండలంలోని బైర్లుటీ, నాగలుటీ చెంచు గూడెంలో ఈ రోజు %వీ+చీ=జు+టా% పథకం ద్వారా %=ాఖీ=% చెంచుల కిచ్చిన పొలలో 129:00 ఎకరాలలో మామిడి తోటలు వేసుందుకు గుర్తించడం జరిగింది. అందులో భాగంగా ఈ రోజు బైర్లుటి చెంచు గూడెంలో శ్రీమతి గురువమ్మ సర్పంచి, రవీంద్ర రెడ్డి ఐటిడిఏ - శ్రీశైలం, మోహన్ కుమారు మండల అభివృద్ధి అధికారి చేత మామిడి మొక్కలను నటించడం జరిగింది ప్రతి ఒక్క రైతు కూడా మొక్కలు బ్రతికించుకోవాలి ఉపాదీ హామీ పథకం ద్వారా ప్రతి నెల మొక్కను బ్రతికించుకోవడం వల్ల అమౌంట్ వస్తుంది. అని చెప్పడం జరిగింది. వీరితో పాటు ఐటీడీఏ ప్రాజెక్ట్ మేనేజర్ కేజీ నాయకు, నాగార్జున ఏపీఓ కిశోర్ కుమార్ టీఏ,
పాల్గొన్నారు.

# శాంతియుత వాతావరణంలో గణేష్ నిమజ్జనం జరుపుకోవాలి.

**-ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట పోలీసు బందోబస్తు --జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్, జిల్లా ఎస్పీ కె. రఘువీర్ రెడ్డిలు**






ఆంధ్ర ప్రగతి నంద్యాల, సెప్టెంబర్ 12:
ఈ నెల 22వ తేదీ శుక్రవారం నాడు సామూహిక గణేష్ విగ్రహా నిమజ్జన మహోత్సవ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావివ్వకుండా శాంతియుత వాతావరణంలో వినాయక విగ్రహాల నిమజ్జనం జరిగేలా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ పోలీస్ యంత్రాంగాన్ని, సంబంధిత అధికారులను సూచించారు. మంగళవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో గణేష్ నిమజ్జన ఏర్పాట్లపై జిల్లా ఎస్పీ కె. రఘువీర్ రెడ్డితో కలిసి సంబంధిత అధికారులు, ఉత్సవ కమిటీ సభ్యులతో మొదటి కోఆర్డినేషన్ సమావేశం నిర్వహించారు. డిఆర్ఓ పుల్లయ్య, గణేష్ మహోత్సవ కేంద్ర సమితి కమిటీ అధ్యక్షులు గంగిశెట్టి విజయకుమార్, రామకృష్ణ విద్యా సంస్థల అధినేత జి. రామకృష్ణారెడ్డి, కార్యాధ్యక్షులు వైద్యం నాగేంద్ర, ప్రధాన కార్యదర్శి నెరవాటి అమర్నాథ్, సివి చలం బాబు, నిమ్మకాయల సుధాకర్, కోశాధికారులు ధమాం శంకర్, రమణ తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ మాట్లాడుతూ ఈ నెల 22న స్థానిక చిన్నచెరువు కట్ట వద్ద ఉన్న వినాయక ఘాట్ లో గణేష్ నిమజ్జనానికి అవసరమైన భద్రతా ఏర్పాట్లతో పాటు ఉత్సవ కమిటీ సభ్యులు కోరిన మేరకు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గణేష్ విగ్రహాల ఊరేగింపులో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని రకాల ముందస్తు జాగ్రత్తలు తీసుకొని ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పోలీసులు, సంబంధిత అధికారులు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు పరస్పర సహకారంతో నిమజ్జన ఏర్పాట్లు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో దాదాపు 320 విగ్రహాలు నిమజ్జనం కానున్నట్లు కమిటీ సభ్యులు సూచిస్తున్నారని... ఇందుకు ఇందుకు తగ్గ ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. ప్రధానంగా గణేష్ విగ్రహాలు ప్రయాణించే రోడ్డు మార్గాలైన మున్సిపల్ ఆఫీసు, సంజీవనగర్ గేటు, శ్రీనివాస సెంటర్, సిటీ బస్టాండ్, గాంధీచౌక్, కల్పనా సెంటర్, బైర్మల్ వీధి, బంగారు అంగళ్ల వీధి, రాజ్ థియేటర్, టెక్కె, సాయిబాబానగర్, ఎన్టీఓస్ కాలనీ, కోవెలకుంట్ల జంక్షన్, బొమ్మలసత్రం తదితర ప్రాంతాలలో విద్యుత్ తీగల సర్దుబాటు, రోడ్లకు ప్యాచ్ వర్క్ లు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఊరేగింపు ప్రదేశాల్లోని ముఖ్య కూడలి ప్రాంతాల్లో త్రాగునీటి వసతి ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. నిమజ్జన ప్రదేశంలో పటిష్ట బారికేడింగ్ ఏర్పాటు చేయాలని ఆర్ అండ్ బి ఈఈని ఆదేశించారు. భారీ గణేష్ విగ్రహాలను నిమజ్జనం చేసేందుకు వీలుగా క్రేన్లను ఏర్పాటు చేయాలని ఉప రవాణాశాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. చిన్న చెరువు, కుందూ నది సమీపంలో పుట్టీలతో పాటు అవసరమైన స్విమ్మర్లను, లైఫ్ జాకెట్, రోప్స్ తదితర మెటీరియల్ తో సిద్ధంగా ఉండాలని కలెక్టర్ అగ్నిమాపక, మత్స్యశాఖ అధికారులను ఆదేశించారు. గాంధీ చౌక్, చిన్న చెరువు సమీపంలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని డియంహెచ్వోను ఆదేశించారు.

జిల్లా ఎస్పీ రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ రూట్ మ్యాప్ ప్రకారం గణేష్ విగ్రహాల ఊరేగింపుకు పకడ్బందీ ప్రణాళికతో పాటు గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు భక్తులు పోలీస్ యంత్రాంగానికి సంపూర్ణ సహకారం అందించాలన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటన చోటు చేసుకోకుండా పోలీసు శాఖకు సహకరించి గణేష్ నిమజ్జోత్సవం పూర్తయ్యేంతవరకు కార్యకర్తలు సహకరించాలని సూచించారు

# భార్య అక్రమ సంబంధమే భర్త నర్సోజి హత్యకు కారణం.

**-నర్సోజి హత్య కేసులో ఏడు మంది ముద్దాయిలు అరెస్టు -నంద్యాల జిల్లా ఎస్పీ రఘువీర్ రెడ్డి**

ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 12
ఫిర్యాది :-నర్సోజీ అమ్మగారైన సిందే రామ్ బాయి.
అరెస్టు కాబడిన ముద్దాయిలు :

1. రవీంద్ర, తండ్రి: రంగా స్వామి, వయస్సు: 22 సం:
పెద్ద కొట్టాల గ్రామము, నంద్యాల మండలము (7వ ముద్దాయికి ప్రియుడు),
2. గుండపోగుల రాజేశ్ బొంగు, తండ్రి: నరసయ్య, వయస్సు: 27 సం:
మహాదేవపురం గ్రామము, సిరివెళ్ల మండలము,
3. కాలె వెంకట రమణ, తండ్రి: వెంకటేశ్వర్లు వయస్సు: 22సం:
బస్సాపురం గ్రామము, మహానంది మండలము.
4. నక్క చిన్న నరసింహుడు ఏ బుజ్జి గాడు, తండ్రి: లింగమయ్య, వయస్సు: 26సం:
బస్సాపురం గ్రామము, మహానంది మండలము.
5. నల్లబోతుల వెంకటేశ్వేర్లు, తండ్రి: పోలన్న వయస్సు: 39సం:
బస్సాపురం గ్రామము, మహానంది మండలము.
6. జజ్జం నాగేంద్ర తండ్రి: నాగేశ్వర రావు, వయస్సు: 25సం:
పెద్దకొట్టాల గ్రామము, నంద్యాల మండలము.
7. సింధే జయశ్రీ భర్త: నర్సోజీ వయస్సు 28 సంవత్సరాలు
పెద్దకొట్టాల గ్రామము, నంద్యాల మండలము.

నాలుగో తేదీ సోమవారం సాయంత్రము సుమారు 05.00 గంటల ప్రాంతములో పెద్ద కొట్టాల గ్రామానికి చెందిన సిందే నర్సోజీని పెద్ద కొట్టాల గ్రామ ఊరిబయట ఇటుకల భట్టీల వద్ద తన భార్యతో అక్రమ సంభందం పెట్టుకున్న రవీంద్ర మరియు అతని స్నేహితులు కలిసి సిందే నర్సోజీని తలపై నరికి చంపినారని నర్సోజీ అమ్మగారైన సిందే రామ్ బాయి ఇచ్చిన ఫిర్యాదు మేరకు నంద్యాల తాలూకా పోలీసు స్టేషన్ యందు హత్య కేసు నమోదు చేసినారు.

నంద్యాల జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి ఆదేశములమేరకు నంద్యాల అడిషనల్ ఎస్పీజి.వెంకటరాముడు పర్యవేక్షణలో నంద్యాల టౌన్ డి.ఎస్.పి మహేశ్వర్ రెడ్డి ఆద్వర్యంలో నంద్యాల తాలూకా సి ఐ ఎం దస్తగిరి బాబు, పై కేసులో దర్యాప్తు చేయడమైనది.



దర్యాప్తులో భాగంగా తెలిసిన విషయము ఏమనగా చనిపోయిన సిందే నర్సోజీ భార్య అయిన సిందే జయశ్రీ (ఏ7) భర్త: నర్సోజీ వయస్సు 28 సంవత్సరాలు పెద్దకొట్టాల గ్రామము, నంద్యాల మండలము అను ఆమె రవీంద్ర, (ఏ1) తండ్రి: రంగా స్వామి, వయస్సు: 22 సం: పెద్ద కొట్టాల గ్రామము, నంద్యాల మండలము అను అతనితో అక్రమ సంభందం కలిగి వుండినారు.

సిందే నర్సోజీ భార్యతో సుమారు 6 సంవత్సరములు గా రవీంద్ర అక్రమ సంభందం విషయములో గొడవ పడి, పెద్ద మనుషుల సమక్షములో పంచాయతీ కూడా చేసినారు. %ూ%1 ముద్దాయి కుమారి రవీంద్ర కు ఎంత చెప్పినా కూడా అదే విధముగా %ూ%7 ముద్దాయి తో తన అక్రమ సంభందం కొనసాగిస్తున్నాడని, చనిపోయిన సిందే నర్సోజీతో కుమారి రవీంద్ర లు ఇద్దరు నర్సోజీ చనిపోక ముందు రెండు రోజుల క్రిందట గొడవ పడినాడు. సదరు విషయములో %ూ7, ూ%1తో తన భర్త సిందే నర్సోజీ బాగా ఇబ్బంది పెడుతున్నడని అతన్ని చంపమని, అతన్ని చంపితే అడ్డం వుండదని చెప్పగా, %ూ%1 తన స్నేహితులైన %ూ%2 నుండి %ూ%6 ముద్దాయిలు కాపు కాసి నాలుగో తేదీ సోమవారం సాయంత్రము సుమారు 05.00 గంటల ప్రాంతములో సిందే నర్సోజీ తన మోటార్ సైకల్ పై స్కూల్ నుండి తిరిగి వస్తూ వుండగా, ఇటుకల బట్టి వద్ద గొడ్డలితో నరికి చంపినారు.

రాబడిన ఖచ్చితమైన సమాచారము మేరకు పై తెలిపిన ముద్దాయిలు 12వ తేదీ మంగళవారం నాడు చాబోలు రోడ్డులో గల న్యూ వేంకటేశ్వర సీడ్స్ ఎదురుగా గల పాత ఇటుకల బట్టి రేకుల షెడ్ల వద్ద వున్నట్లుగా సమాచారము వచ్చినది.

రాబడిన ఖచ్చితమైన సమాచారము మేరకు నంద్యాల తాలూకా సిఐ వారి సిబ్బంది ఎస్సై నాగరాజు ,రామ మోహన్ రెడ్డి, పై వారిని ఈ రోజు మధ్యాహ్నం అరెస్టు చేసినారు.

అరెస్టు కబడిన వారి వద్ద నుండి రెండు మోటార్ సైకల్లు మరియు నేరానికి ఉపయోగించిన గొడ్డలిని స్వాధీన పరచుకొనడమైనది.

ఈ కేసులో ప్రతిభ కనబరచిన సిబ్బందిని నంద్యాల జిల్లా ఎస్పి అబినందించడమైనది.



## చంద్రబాబు క్షేమంగా బయటకు రావాలని సర్వమత ప్రార్ధనలు నిర్వహించిన ఎన్.ఎమ్.డి ఫిరోజ్.



ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 12:.
నంద్యాల పట్టణంలోని దేవాలయంలో,చర్చిలో,మద్రాసా నందు సర్వమత ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎన్.ఎమ్.డి ఫిరోజ్ .
ఈ సందర్భంగా ఫిరోజ్ మాట్లాడుతూ టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అన్యాయంగా తప్పుడు కేసులు బనాయించి జైల్లో పెట్టడానికి ఎన్నో దుష్ట శక్తులు పనిగట్టుకుని ఆయన వెంట పడ్డాయని అన్ని దుష్ట శక్తుల బారి నుండి రక్షించాలని ఆయన ఆరోగ్యం బాగుండాలని ఆయన కుటుంబ సభ్యులు మనో ధైర్యంగా ఉండాలని సర్వమత ప్రార్థనలు నిర్వహించడం జరిగిందన్నారు.



తన 40 ఏళ్ల రాజకీయ చరిత్రలో ఎక్కడ తప్పు చేయలేదని ముఖ్యమంత్రి జగన్ ఎన్ని కేసులు పెట్టిన ఎన్ని ఇబ్బందులు గురి చేసిన చంద్రబాబు నాయుడు కడిగిన ముత్యంలా బయటకు వస్తారని కార్యకర్తల ధైర్యంగా ఉండాలి పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు మామిడి నాగరాజు, ఎన్.ఎమ్.డి షాకిర్, వెంకటసుబ్బయ్య గోపాలరావు, గోవిందనాయుడు, మల్లికార్జున, సుబ్బరాయుడు, సోహెల్ రానా, దస్తగిరి, బుగ్గ రాముడు, సుధాకర్, అక్బర్, సైలాబ్, రవికుమార్, తెలుగుదేశం కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపుల ద్వారా రోగులకు వైద్య సేవలు అందించండి.

## -వైద్యాధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్

ఆంధ్ర ప్రగతి నంద్యాల, సెప్టెంబర్ 12: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపుల్లో రోగులకు వైద్య సేవలు అందించేందుకు పకడ్బందీ ప్రణాళిక రూపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ వైద్యాధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పై సంబంధిత వైద్యాధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. డిఎంహెచ్ఓ డా. వెంకటరమణ, డిసిహెచ్ఎస్ కోఆర్డినేటర్ డా.జఫ్రూల్లా, స్టేట్ నోడల్ అధికారి రామనాథం, ఆరోగ్యశ్రీ డిస్టిక్ కోఆర్డినేటర్ రూపేంద్ర నాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ మాట్లాడుతూ ఈనెల 30 వ తేదిన రాష్ట్రవ్యాప్తంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం లాంఛనంగా ప్రారంభమవుతున్న



నేపథ్యంలో ఇందుకు తగ్గ ఏర్పాట్లు పూర్తి చేసుకునేందుకు పకడ్బందీ ఏర్పాట్లు ప్రణాళిక రూపొందించుకోవాలని వైద్యాధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమానికి సంబంధించి వాలంటీర్లు విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు ఇంటింటికి వెళ్లి ఆరోగ్య సమస్యలు ఉన్నవారిని గుర్తించి హెల్త్ క్యాంపులకు సంబంధించిన వివరాలు వారికి తెలియజేయాలన్నారు. సచివాలయ సమీప ప్రాంతాలలో మెడికల్ క్యాంపులు నిర్వహించి పేషంట్లకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించేందుకు పటిష్ట ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు. ప్రభుత్వం సూచించిన చెక్ లిస్ట్ ప్రకారం మలేరియా, డెంగ్యూ, బి.పి, షుగర్ తదితర వ్యాధులకు సంబంధించిన అన్ని రకాల మెడికల్ కిట్లను పంపిణీ చేసేందుకు ఏర్పాటు చేసుకోవాలని డిఎంహెచ్ఓను ఆదేశించారు.



# మహానంది మండలంలో ప్రారంభమైన రీ సర్వే.

ఆంధ్ర ప్రగతి మహానంది సెప్టెంబర్ 12: మహానంది మండలం లోని బొల్లవరం, గోపవరం గ్రామంలో రెండవ విడత రీ సర్వే ప్రారంభమైంది. రెండు రోజుల నుంచి రైతుల సమక్షంలో పంట పొలాలను రీ సర్వే చేస్తున్నారు. ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకుని రావాలని ఏదైనా సమస్య ఉంటే సరైన పత్రాలు చూపించాలని బొల్లవరం గ్రామ వీఆర్వో చలమయ్య రైతులకు సూచించారు. ఇక్కడ పరిష్కారం కానివి తాసిల్దార్ కు తెలియజేస్తామన్నారు. సర్వేయర్లు రోవర్ ద్వారా పంట పొలాలను సర్వే చేస్తున్నారు. దీంతోపాటు రెవెన్యూ రికార్డులను అందుబాటులో ఉంచుకొని పరిశీలిస్తున్నట్లు సర్వేర్లు తెలిపారు. రీ సర్వే నిర్వహించాలని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సందర్భంగా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సర్వే చేస్తున్నట్లు తెలిపారు. బొల్లవరం గ్రామ పరిధిలో ఇప్పటివరకు దాదాపు 3 20 ఎకరాల పైననే సర్వే చేసినట్లు తెలిపారు. సర్వే అనంతరం వివరాలను అధికారులకు నివేదిక సమర్పిస్తామన్నారు. అనంతరం రైతులకు నూతన పట్టాదారు పాసుపుస్తకాలు రైతులకు సంబంధిత అధికారులు అందజేయడం జరుగుతుంది అన్నారు. సర్వేయర్లు ఉషేనయ్య, వెంకట కృష్ణుడు, పార్థసారథి, పవన్ మరియు గ్రామ తలార్లు పాల్గొన్నారు.

# ఇస్లాంపేట బొగ్గు లైన్ ప్రజల ఇళ్లను వారి పేరు మీదనే రిజిస్టర్ చేయాలి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 12: నంద్యాల టౌన్ లోని బొగ్గులైన్ మరియు ఇస్లాంపేట ప్రాంత ప్రజలను 100 ఏళ్లుగా నివాసం ఉంటున్న ఇల్లాలను కాళీచేయించాలని చూస్తున్న అధికారులకు తమ ఇళ్లను తమకే రిజిస్టర్ చేయాలి కోర్టు లో నడుస్తున్న కేసు పెండింగ్ లో ఉన్నప్పుడు మీరేలా ఇల్లులు ఖాళీ చేయిస్తారు అంటూ అధికారులనుహెచ్చరిస్తూ తమ ఇళ్లను తమకే రిజిస్టర్ చేయాలి, అని లేని పక్షంలో ఊపిరి ఉన్నంతవరకు న్యాయంకోసం పోరాడుతామని తెలియజేస్తున్న నవజ్యోతి హ్యూమన్ రైట్స్ చేర్మెన్ పళ్ల .బాల మద్దిలేటి మరియు బొగ్గులైన్ %ఃడ% ఇస్లాంపేట ప్రాంత ప్రజలు.
నంద్యాల జిల్లా నంద్యాల టౌన్ లోని బొగ్గులైన్ మరియు ఇస్లాంపేట ప్రాంత పేద ప్రజలు 100 ఏళ్లుగా నివాసం ఉంటూ అక్కడే చుట్టుప్రక్కల ఫ్యాక్టరీ లలో పనిచేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్న పేదప్రజల ఇల్లులు కాలిచేయించాలి. అని పలుమార్లు ఇళ్ల వద్దకు వచ్చి బెదిరించిన అధికారుల సిబ్బంది పై ఆంధ్రప్రదేశ్ హైకోర్టు నందు 25/01/2023 న



రిట్ ఫిటిషన్ వేయగా %బ్రొ చీూ%– 1824/2023 ఏపీ రెవెన్యూ ప్రిన్సిపాల్ సెక్రటరీ , నంద్యాల జిల్లా కలెక్టర్, గుంటూరు రైల్వే మానేజర్ , నంద్యాల ఎమ్మార్వో ,నంద్యాల ఆర్డీవో,నంద్యాల మునిసిపల్ కమిషనర్ మరియు నంద్యాల 3 టౌన్ పోలీస్ లపై హైకోర్టులో కేసు నడుస్తుంది అయితే కోర్టును కూడా దిక్కరించి మునిసిపల్ అధికారులు %ఃడ% పోలీసు సిబ్బంది 09/08/2023 న వచ్చి 7 రోజులల లోగా ఇల్లులు కాలిచేయండి అని ప్రజలను బెదిరించడంతో వారి జీవించే హక్కులకు భంగం కలిగించడంతో వారు జాతీయ మానవ హక్కుల కమిషన్ లో కేసు %అశీ– 13455/×చీ%/2023 గా కేసు నమోదు అయ్యింది. అయినప్పటికి అధికారులు పేదప్రజలను ఇల్లులు కాళీచేయించాలనే ఉద్దేశంతో 10/09/2023 న అందరికీ డీ– పట్టాలు ఇచ్చి మీరంతట మీరే ఇల్లు లు కాలిచేసి వెళ్ళండి అంటూ చెప్పడం జరిగింది. ఈ మీడియా ముకంగా తెలియజేయడం ఏమనగా మా బొగ్గులైన్ మరియు ఇస్లాంపేట ప్రాంత పేద ప్రజలు ఎక్కడికి వెళ్లారు వారి ఇల్లులు వారికే రిజిస్టర్ చేయాలి, లేని పక్షంలో ఎంతదూరమైన వెళ్లడానికి సిద్ధమూగ ఉన్నాము సుప్రీంకోర్టుకి అయిన వెళ్లడానికి సిద్ధమూగ ఉన్నాము అని ఈ మీడియా ముఖముగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఆ సంస్థ ఈ సి మెంబర్ డమాల .సరస్వతి ,నంద్యాల టౌన్ %వఓ% మెంబర్లు గోసుల శాంతమ్మ , మార్గరేట్ , మోహన్ , రాగిపోవుల జ్యోతి, తదితరులు పాల్గొన్నారు

# అర్చకుల శిక్షణ పూర్తి చేసుకున్న 98 మంది విద్యార్థులకు మంత్రి శేఖర్ బాబు సర్టిఫికెట్లు అందజేశారు



గిండీ న్యూస్:హిందూ మత ధర్మాదాయ శాఖ తరపున అన్ని కులాల వారు అర్చకులు కావచ్చన్న సామాజిక న్యాయ సిద్ధాంతాన్ని అమలు చేసేందుకు 8 అర్చక శిక్షణ పాఠశాలలు, 4 ఓధువర్ శిక్షణ పాఠశాలలు, 3 వేద ఆగమ పాఠశాలలు, 3 తవిల్ మరియు నటస్వర శిక్షణ అనే మొత్తం 20 శిక్షణా పాఠశాలలు దేవాలయాల తరపున పాఠశాలలు మరియు 2 ప్రబంధ అప్లికేషన్ కోర్సులు నడుస్తున్నాయి. మూడు సంవత్సరాల పాటు శిక్షణ పూర్తి చేసుకున్న 4 విద్యార్థులకు మరియు మొత్తంగా 98 విద్యార్థులకు హిందూ మత ధర్మాదాయ శాఖ మంత్రి పి.కె.శేఖర్‌బాబు మంగళవారం నాడు సర్టిఫికెట్లను సమర్పించారు

# అధికారులు నీతి నిజాయితీగా పనిచేసి ప్రజల మన్ననలు పొందండి.

## -మండలంలోని అధికారులు తమ తమ విధులు సక్రమంగా నిర్వర్తించండి.

ఆంధ్ర ప్రగతి ఆవుకు సెప్టెంబర్ 12: బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఆవుకు మండల సర్వసభ్య సమావేశాన్ని ఎంపీపీ చల్ల రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.
మండలంలో ఏదైనా సమస్య తెలెత్తితే మండల నాయకులు ఎంపీపీ చల్లా రాజశేఖర్ రెడ్డి ని గాని లేదా ఎమ్మెల్యే దృష్టికి గాని తీసుకురండి.
చెన్నంపల్లి గ్రామంలో ప్రజలకు త్రాగునీరు అందించే పైపులైను ద్వారా కొంతమంది పొలాలకు వాడుకుంటుంటే అలాంటి వారి మీద చర్యలు ఎందుకు తీసుకోలేదంటూ ఆర్ .డబ్ల్యూ. ఎస్ ఇంజనీర్ కరిముల్లా పై ఆగ్రహం వ్యక్తం చేసిన బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి.
అంగన్వాడి కేంద్రాల భవన నిర్మాణాలకు ప్రతిపాదనలు పంపించడంలో ఎందుకు అలసత్వం చూపిస్తున్నారు అంటూ స్త్రీ శిశు సంక్షేమ అధికారుల మీద అసహనం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి.
అవుకు రిజర్వాయర్ వద్ద వాటర్ లీకేజ్ అరికట్టడంలో ఎందుకు అలసత్వం ప్రదర్శిస్తున్నారని ఎస్ఆర్బిసి అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి గారు, ఎంపీపీ చల్లా రాజశేఖర్ రెడ్డి
ఇక్కడ పని చేయడం నచ్చకుంటే వేరే చోటికి వెళ్ళండి.... ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి
ప్రజాప్రతినిధులతో కలిసి అధికారులు అవుకు మండలాన్ని అన్ని విధాల అభివృద్ధికి సహకరించండి.
అవుకు మండల అభివృద్ధి కార్యాలయంలో ఎంపీపీ చల్లా రాజశేఖర్ రెడ్డి గారి అధ్యక్షతన అధికారులతో కలిసి సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి



ముఖ్యఅతిథిగా బనగానపల్లె నియోజకవర్గ శాసనసభ్యులు కాటసాని రామిరెడ్డి హాజరై మండల అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశం లో పాల్గొన్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి కొంతమంది అధికారుల విధుల నిర్లక్ష్యం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలంలో ఏదైనా సమస్యలు తలెత్తితే మండల ఎంపీపీ చల్లా రాజశేఖర్ రెడ్డి తో గాని లేదంటే ఎమ్మెల్యే దృష్టికి గాని తీసుకువచ్చి ఆ సమస్యకు పరిష్కారం అయ్యేటట్లు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అన్ని మండలాల్లో పంట నష్ట పరిహారం, రైతు భరోసా లాంటి ఎన్నో రైతుకు సంబంధించినటువంటి పథకాలు అందించడం లో ముందుంటే ఆవుకు మండలంలో మాత్రం రైతులకు సంబందించిన విషయాల్లో మాత్రం చాలా వెనుకబడి ఉండడం వ్యవసాయ అధికారుల పట్ల అసహనం వ్యక్తం చేశారు. గ్రామల్లో క్రాప్ ఈ బుకింగ్ గాని పంట నష్ట పరిహారంలో గాని రైతుల పట్ల మానవతా దృక్పథంతో వ్యవసాయ అధికారులు కూడా వ్యవహరించాలని చెప్పారు. గ్రామీణ నీటిపారుదల శాఖ ఆధ్వర్యంలో జలజీవన్ పథకం ద్వారా ప్రతి గ్రామానికి పైపులైన్ ద్వారా కొళాయి కనెక్షన్ అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం నడుము కట్టిందని అందులో భాగంగానే బనగానపల్లె నియోజకవర్గం లో మొదటి విడతగా దాదాపుగా 100 కోట్ల రూపాయల నిధులు మంజూరు అయ్యి పనులు పూర్తి దశకు చేరుకోవడం జరిగిందని చెప్పారు. అయితే గ్రామీణ ప్రాంతాలకు తరలించే మంచినీటి పైపు కనెక్షన్ ద్వారా చెన్నంపల్లి గ్రామంలో కొంతమంది రైతులు పొలాలకు వినియోగించుకుంటూ ఉంటే అధికారులు ఏం చేస్తున్నారని ఆర్డబ్ల్యూఎస్ ఇంజినీర్ కరిముల్లా పై ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి గారు తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ విధులు సక్రమంగా నిర్వర్తించాలని అలా నిర్వర్తించని అధికారులు ఎవరైనా ఉంటే తమ నియోజకవర్గాన్ని విడిచి వేరే నియోజకవర్గాలకు వెళ్లాలని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి అధికారులకు హెచ్చరించారు. ప్రజలకు త్రాగునీరు అందించే పైపు కనెక్షన్ ద్వారా రైతులు పొలాలకు వినియోగించుకుంటే మీరు ఎందుకు అలాంటి వారి మీద చర్యలు ఎందుకు తీసుకోలేదని తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. బనగానపల్లె నియోజకవర్గం లో అన్ని మండలాల్లో అంగన్వాడి కేంద్రాల కోసం దాదాపు 5 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేసి నిర్మాణ పనులు జరుగుతుంటే అవుకు మండలంలో మాత్రం అంగన్వాడి కేంద్రాల నిర్మాణాలపై ప్రతి పాదనలు ఇవ్వకుండా స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారులు నిర్లక్ష్యం వహించడంపై ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి గారు ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలాన్ని అన్ని విధాల అభివృద్ధి పథంలోకి తీసుకువెళ్లాలంటే ప్రజా ప్రతినిధులతో కలిసి అధికారులు కూడా పనిచేస్తేనే ఆ మండలం అన్ని విధాల అభివృద్ధి చెందుతుందని కావున ప్రజాప్రతినిధులతో కలిసి అధికారులు అభివృద్ధి పథంలోకి తీసుకువెళ్లాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి అధికారులకు ఆదేశించారు.
ఈ కార్యక్రమంలో ఆవుకు మండల అభివృద్ధి అధికారి వెంకటేశ్వర్లు, మండల తహాసిల్దారు శ్రీనివాసులు, రోడ్లు మరియు భవనాల శాఖ డివిజనల్ ఇంజనీర్, మండల విద్యాశాఖ అధికారి శ్రీధర్ బాబు, ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీర్ కరిముల్లా, పంచాయతీరాజ్ అసిస్టెంట్ ఇంజనీర్ గౌస్, ఉమ్మడి జిల్లాల ఎంపిటిసి సంఘం అధ్యక్షుడు గోపవరం గోపాల్ రెడ్డి, మండల వైస్ ఎంపీపీ రామప్ప, పట్టణ సర్పంచ్ మంద గురమ్మ, మండల ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

